IX class VISAKHAPATNAM

# V - 26

## DISTRICT COMMON EXAMINATION BOARD

## త్రైమాసిక పరీక్షలు - 2015 - 2016

## సాంఘీక శాస్త్రము

(తెలుగు మీడియం)

పార్టు - ఎ

తరగతి : 9వ (మార్కులు : 35) సమయం : 2 గం॥

### SECTION - I (Marks : 10)

సూచన : ఈ క్రింది వానిలో ప్రతి గ్రూపునుండి రెండింటికి తక్కువ లేకుండా ఏవైనా ఐదు ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.

### Group - A

1. మీ పరిసరాలలో హిమానీ నదాలు ఎందుకు లేవు?

2. గ్రీన్‌విచ్ ($0^{\circ}$) వద్ద మధ్యాహ్నం 12:00 అయితే ఈ దిగువ ప్రదేశాల్లో స్థానిక సమయం ఎంత? (అ) ముంబాయి ($73^{\circ}$ తూ.రే) (ఆ) షికాగో ($87^{\circ} 30^{1}$ ప.రే)

3. ఈ క్రింది విషయమును చదివి, మహాసముద్రాలు మానవ మనుగడకు ఏ విధంగా ఉపయోగపడుతున్నాయో తెల్పండి?

   భూమిమీద అధికశాతం జీవులు నీటిలో ఉన్నాయి. నీటిలో ఉన్న అన్ని జీవాలను గుర్తించే ప్రక్రియను మానవులు ఇంకా పూర్తి చేయలేదు. పురాతన కాలంనుంచి మానవులు తమ ఆహారంకోసం, జీవనోపాధి కోసం సముద్రాలపై ఆధారపడేవారు. అనంతమైన ఉప్పు మత్స్య సంపదను సముద్రాలు అందిస్తాయి. ఇసుక, గులకరాళ్ల వంటి వాటిని ఇళ్ళకు, పరిశ్రమలలో ఉపయోగిస్తాం. సముద్ర అలలతో విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తున్నారు. సముద్ర గర్భం నుండి చమురు వెలికి తీస్తున్నారు.

4. భూ పరిరక్షణ కోసం ఆలోచింపజేసే ఒక పోస్టరు తయారు చేయండి.

### Group - B

5. పునరుజ్జీవన కాలంనాటి భవన నిర్మాణంలో రెండు ముఖ్యమైన అంశాలను చెప్పండి.

[ Turn Over

6. ఈ క్రిందనీయబడిన ఇటలీ పటంను పరిశీలించి, గణతంత్రాలను నగర సభలను గుర్తించి వ్రాయండి?



7. "ప్రాతినిధ్యం లేకుండా పన్నులు లేవు" అన్న నినాదాన్ని అమెరికా వలస రాష్ట్రాలు లేవనెత్తడానికి కారణాలు ఏమిటి?

8. క్రింద ఉన్న పటంలోని ఖాళీ డబ్బాలను వీటినుంచి అనువైన పదంతో నింపండి. ఆహారం కోసం అల్లర్లు, మరణాల సంఖ్య పెరగటం, పెరుగుతున్న ఆహార ధరలు, సామాజిక అశాంతి, చిక్కిన శరీరాలు.




## SECTION - II (Marks : 4)

సూచన : ఈ క్రింద ఇవ్వబడిన ప్రశ్నలలో 4 ప్రశ్నలకు ఒకటి లేదా రెండు వాక్యాలలో సమాధానాలు వ్రాయండి.

9) గ్రిడ్ అనగా నేమి?

10) ఇవి ఏ శ్రేణి భూస్వరూపాలో తెలియజేయండి.
   ఎ) ఆసియా ఖండము
   బి) జోగ్ జలపాతము

[ Contd. 3rd

11) భూమిని నీలి గ్రహం అని ఎందుకు అంటారు?

12) పునరుజ్జీవన కాలంలో క్రింద పేర్కొన్న భావనలలో వచ్చిన మార్పుల గురించి ఒక పదం లేదా ఒక వాక్యంతో వ్రాయండి.

ఎ) మానవతా వాదులు : ____________ నుండి ____________ వరకు

బి) పుస్తకాలు : ____________ నుండి ____________ వరకు

13) బీచ్‌లు ఎలా ఏర్పడతాయి?

14) ఫ్రెంచి సమాజంలో మూడవ ఎస్టేట్‌లో ఎవరున్నారు?

## SECTION - III (Marks : 16)

సూచన : ఈ క్రింది వానిలో ప్రతి గ్రూపునుండి కనీసం రెండు ప్రశ్నల చొప్పున మొత్తం నాలుగు ప్రశ్నలకు సమాధానములు వ్రాయండి.

### Group - A

15) క్రింది వాని మధ్యగల తేడాలు వివరించండి.

ఎ) స్థానిక కాలం - ప్రామాణిక కాలం

బి) భూమధ్య రేఖ - ప్రామాణిక రేఖాంశం

16) ఎడారుల విస్తరణకు మానవ జీవన విధానం ఏ విధంగా కారణమౌతున్నది?

17) లోయస్ మైదానాలను డెల్టాతో పోల్చండి వాటిమధ్య పోలికలు, తేడాలు ఏమిటి?

18) ఈ క్రింది జలచక్రం పటం చదివి జలచక్రంలో ఉన్న వివిధ దశలను వివరించండి?



## Group - B

19) మానవతా వాద భావనలు ఇటలీలోని పట్టణాలను ముందుగా ఎందుకు ప్రభావితం చేశాయి?

20) బైబిలును ముద్రించడంద్వారా దేవుడు, చర్చిపై భావనలు ఎలా ప్రభావితం అయ్యాయి?

21) పరిపాలనా వ్యవస్థ పటంను పరిశీలించి, క్రింది ప్రశ్నలకు సమాధానములు వ్రాయండి.

ఎ) అధికారం ఏ యే సభల మధ్య విభజించబడింది?

బి) ఎవరికి ఓటు హక్కు ఉంది?

సి) జాతీయ శాసనసభలో ఎంతమంది సభ్యులు ఉన్నారు?

డి) ఎవరిని ప్రేక్షక పౌరులు అంటారు?




22) ప్రాథమిక హక్కుల అధ్యాయం పూర్తిచేసిన తరువాత ప్రస్తుతం మనం అనుభవిస్తున్న ప్రజాస్వామిక హక్కుల మూలాలు ఫ్రెంచి విప్లవంలో ఉన్నాయో జాబితా తయారు చేయండి?

## SECTION - IV

23. మీకివ్వబడిన ప్రపంచ పటంనందు ఈ క్రింది వానిని గుర్తించేండి.

ఎ) 1) అమెరికా 2) ఆస్ట్రేలియా 3) రష్యా 4) జపాన్ 5) చిలీ

(లేదా)

బి) 1) ఇంగ్లాండు 2) ఫ్రాన్సు 3) ఇటలీ 4) కెనడా 5) ఇండియా